విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 17, జూలై 2025

సీఎం పర్యటన అడ్డుకుంటాం

అలగనూరు రిజర్వాయర్‌కు రూ.32 కోట్లు విడుదల చేయాలి : రంగనాయుడు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : 2017 నుండి నిరుపయోగంగా ఉన్న అలగనూరు రిజర్వాయర్‌కు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిధులను విడుదల చేసి నందికొట్కూరు ప్రాంతాన్ని సందర్శించాలని లేని పక్షంలో సీఎం పర్యటనను అడ్డుకుంటామని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.రంగనాయుడు గురువారం ఓ ప్రకటనలో హెచ్చరించారు. అలగనూరు రిజర్వాయర్ 2017 నుండి నిరుపయోగంగా ఉందని, వాటికీ 32 కోట్లు విడుదల చేసి రిజర్వాయర్ పనులు పూర్తి చేసి వెంటనే నందికొట్కూరు ప్రాంతానికి త్రాగు, సాగునీరు విడుదల చేసి నందికొట్కూరు ప్రాంతాన్ని సందర్శించాలని ఆయన డిమాండ్ చేశారు. రంగనాయుడు మాట్లాడుతూ పోతిరెడ్డిపాడు నుండి రాయలసీమ జిల్లాలకు నీటి జలాలిచ్చి ఆదుకుంటున్నాయని కానీ నందికొట్కూరు ప్రాంతానికి త్రాగు, సాగునీరు లేక అక్కడి ప్రజలు తీవ ఇబ్బందులకు గురవుతున్నా పట్టించుకోకుండా నందికొట్కూరు ప్రాంతాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు సందర్శించడం సిగ్గుచేటన్నారు. అలగనూరు రిజర్వాయర్‌ను దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు హయాంలో ఆ ప్రాంత ప్రజల సాగు, తాగునీటి కోసం రిజర్వాయర్ ఏర్పాటు చేయడం జరిగిందని, గత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అలగనూరు రిజర్వాయర్ కు గండిపడడం వల్ల ఐదు కోట్లరూపాయలతో పనులు ప్రారంభించకపోవడం వల్ల నేడు అలగనూరు రిజర్వాయర్ దీనావస్థలో ఉన్నదని, జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు 32 కోట్లు విడుదల చేస్తే రిజర్వాయర్ పనులు పూర్తయి ఆ ప్రాంత ప్రజలకు తాగు, సాగునీరు అందుతుందని రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక అందినా అవేమి పట్టించుకోకపోగా సీఎం చంద్రబాబు నిసిగ్గుగా నందికొట్కూరు ప్రాంతానికి రావడం విచారకరమని, వెంటనే ఆలగనూరు రిజర్వాయర్ కు 32 కోట్లు విడుదల చేసి నందికొట్కూరు ప్రాంతాన్ని సందర్శించాలని లేని పక్షంలో సిపిఐ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సీఎం పర్యటనను అడ్డుకుంటామని హెచ్చరించారు.

ద్వితీయ మహాసభలను జయప్రదం చేయండి

సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.బాబాఫక్రుద్దీన్

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : సిపిఐ నంద్యాల జిల్లా రెండవ మహాసభలు ఈనెల 30, 31న డోన్‌లో నిర్వహిస్తున్న సందర్భంగా మహాసభల సంబంధించి కరపత్రాలను సిపిఐ కార్యాలయంలో సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో విడుదల చేసినట్లు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. బాబా ఫక్రుద్దీన్, పట్టణ కార్యదర్శి కె. ప్రసాద్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి.సోమన్న, పట్టణ సహాయ కార్యదర్శి భూమని శ్రీనివాసులు, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు, మహిళా సమాఖ్య పట్టణ కన్వీనర్ సుశీలమ్మ, నాయకులు ప్రకాష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ అని చెప్పుకుంటున్న చంద్రబాబు ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీల అమలుకు నోచుకోలేదన్నారు. మహాసభలలో చర్చించి మన జిల్లా భవిష్యత్ కార్యచరణ తీసుకుంటుందన్నారు.

సీఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలన

విశాలాంధ్ర - నందికొట్కూరు : సీఎం నారా చంద్రబాబు నాయుడు మల్యాల పర్యటన నేపథ్యంలో చేపడుతున్న ఏర్పాట్లను నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా, జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్, జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య, నంద్యాల పార్లమెంట్ టీడీపీ ఇంచార్జి మాండ్ర శివానంద రెడ్డిలు బుధవారం పరిశీలించారు. అల్లూరు గ్రామంలో హెలికాప్టర్ ల్యాండింగ్ ప్రదేశాన్ని పరిశీలిం చారు. హెలిప్యాడ్ ప్రదేశంలో తీసుకుంటున్న భద్రత చర్యలపై ఎస్పీని అడిగి తెలుసుకున్నారు. మల్యాల క్రాస్ రోడ్డులో ఏర్పాటు చేస్తున్న రైతులతో ముఖాముఖీ కోసం ఏర్పాటు చేస్తున్న సభా ఏర్పాట్లను పరిశీలించారు. అనం తరం పంపు హౌస్ దగ్గర జలహారతి, నీటివిడుదల పంపు మోటార్లను పరిశీలించారు. ఎలాంటి అవాంచనీయ ఘట నలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పోలీస్ సిబ్బందిని ఎస్పీ ఆదేశించారు. హెలికాప్టార్ ల్యాండింగ్ ప్రదేశాన్ని డాగ్ స్కాడ్‌తో తనిఖీ చేశారు. కలెక్టర్ వెంట అడిషనల్ ఎస్పీ యుగంధర్ బాబు, ఆత్మకూరు ఆర్డీఓ నాగజ్యోతి, డిఎస్పీ రామాంజి నాయక్, హంద్రీ నీవా కర్నూలు ఎస్ఈ పాండు రంగయ్య, ఈఈ ప్రసాద్ రావు, నందికొట్కూరు రూరల్ సీఐ సుబ్రహ్మణ్యం, అర్బన్ సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డిలు ఉన్నారు.

బందోబస్తుకు 146 మంది పోలీసులు : సీఎం మల్యాల పర్యటన సందర్భంగా 146 మంది పోలీసులు సిబ్బందితో బందోబస్త్ నిర్వహిస్తున్నట్లు ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా తెలిపారు. అడిషనల్ ఎస్పీ ఒకరు, డిఎస్పీలు ఇద్దరు, సీఐలు ఏడుగురు, ఎస్సైలు 11మంది, ఏ ఎస్సైలు హెడ్ కానిస్టేబుల్ 34మంది, కానిస్టేబుల్ 66, మంది, మహిళా పోలీసులు సిబ్బంది ,హెూం గార్డు లు, అదనపు బలగాలు, స్పెషల్ పార్టీ బలగాల బందోబస్త్ కు కేటాయించినట్లు తెలిపారు.

హెలికాప్టర్‌తో ట్రయల్ రన్ : సాయంత్రం 5గంట ప్రాంతంలో అధికారులు హెలికాప్టర్ ట్రయల్ రన్ నిర్వహించారు. ఓర్వకల్లు విమానాశ్రయం నుంచి బయలుదేరిన హెలికాప్టర్ అల్లూరు గ్రామంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ పై సురక్షితంగా ల్యాండైంది.

సింగిల్ విండో చైర్మన్ బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర - బేతంచర్ల : మండలం పరిధిలోనీ కొలుములపల్లె గ్రామానికి చెందిన ఉన్నం చంద్రశేఖర్‌ను వ్యవసాయ సహకార సొసైటీ చైర్మన్‌గా,డైరెక్టర్లుగా శంకలాపురం హనుమంత్ రెడ్డి,రాధాకృష్ణలతో బుధవారం ముఖ్యఅతిథిగా పాల్గొన్న డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి ఆధ్వర్యంలో సొసైటీ సీఈవో ఓబులేష్ వారితో ప్రమాణ స్వీకారం చేయించారు.చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన ఉన్నం చంద్రశేఖర్ మాట్లాడుతూ వ్యవసాయ సహకార సొసైటీలో రైతులకు సేవలు అందించేందుకు, చైర్మన్‌గా అవకాశం ఇచ్చిన ఎమ్మెల్యే ,మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మకు కృతజ్ఞతలు తెలిపారు. రైతుల అభివృద్ధి కోసం రైతులకు వీరివీరిగా రుణాల అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. మండల కన్వీనర్ ఎల్ల నాగయ్య,పోలురు రాఘవరెడ్డి,బుగ్గన ప్రసన్న లక్ష్మి,పోలూరు శ్రీనివాస్ రెడ్డి,భీమేశ్వర్ రెడ్డి,ఖాతాదారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

మిస్సింగ్ కేసును ఛేదించిన పోలీసులు

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : పట్టణంలోని పోలీస్ స్టేషన్ నందు నమోదు కాబడిన 112/25 ఉమెన్ మిస్సింగ్, చైల్డ్ మిస్సింగ్ కేసును జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణా, ఆత్మకూరు డిఎస్పి రామంజి నాయక్ ఆదేశాల మేరకు మిస్సింగ్ అయిన పావని వయసు 28సంవత్సరములు, చిన్నపిల్లలు లిఖిత 7సంవత్సరములు, ప్రణవి 5 సంవత్సరములు కలవు. పావని తన భర్త వినోద్ కుమార్ తాగి వచ్చి ఇబ్బంది పెడుతున్నాడని చనిపోవాలని ఉద్దేశంతో పిల్లల్ని తీసుకుని వెళ్లిపోవడం జరిగింది. పావని,ఆమె పిల్లలను నెల్లూరు నందు ఉన్నారని కనుక్కొని ఆమెని ఆత్మకూరు టౌన్ పోలీస్ స్టేషన్ కు తీసుకుని వచ్చి ఆమె తల్లి ప్రమీలమ్మకు అప్పజెప్పిన సీఐ రాము.

వసుధ ఫౌండేషన్ చెక్కులు పంపిణీ

విశాలాంధ్ర - బనగానపల్లె: పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో బుధవారం అనారోగ్యానికి గురై చికిత్స పొంది ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్న 7 మందికి రూ.40వేల విలువగల వసుధ ఫౌండేషన్ చెక్కులను బీసీ ఇందిరా రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీసీ ఇందిరా రెడ్డి మాట్లాడుతూ వసుధ ఫౌండేషన్ ద్వారా పేదలకు సహాయం అందిస్తున్న మంతెన వెంకటరామరాజు, పెండేకంటి రమణ కుమార్‌కి, నంద్యాల జిల్లా టీడీపీ వాణిజ్య విభాగ చైర్మన్ టంగుటూరి సీనయ్యకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అవుకు టీడీపీ మండల అధ్యక్షుడు ఉగ్రసేనారెడ్డి, ఉపాధ్యాయుడు నాగరాజు, మదన్ భూపాల్ రెడ్డి, తలారి హరి,రాంబాబు,తదితరులు పాల్గొన్నారు.

పీ4తో పేదరిక నిర్మూలన..

విశాలాంధ్ర - చాగలమర్రి : రాష్ట్రంలో పేదరిక నిర్మూలన ధ్యేయంగా పీ4 కార్యక్రమానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని రాష్ట్ర టీడీపీ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు ఎంఎస్‌అన్సర్ భాష తెలిపారు. బుధవారం స్థానిక మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణంలో సర్పంచ్ తులసమ్మ అధ్యక్షతన పీ4 గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత ప్రభుత్వ, ప్రైవేట్, ప్రజల, భాగస్వామ్యంతో అణగారిన పేదలను బంగారు కుటుంబాలుగా ఎంపిక చేశామన్నారు. ఈ బంగారు కుటుంబాలకు మార్గదర్శకులను ఎంపిక చేసుకోవడం జరిగిందన్నారు. మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని 461 కుటుంబాలను పీ4 సర్వే ద్వారా బంగారు కుటుంబాలుగా గుర్తించామన్నారు. తహసిల్దార్ విజయ్ కుమార్,మేజర్ గ్రామపంచాయతీ కార్యదర్శి తారకేశ్వరి, వివిధ శాఖల అధికారులు సచివాలయ సిబ్బంది ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

కేసీ కెనాల్ నుంచి దిగువకు నీరు విడుదల

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆదేశాల మేరకు దొర్నిపాడు కేసీ కెనాల్ వద్ద బుధవారం న్ కేసీ కెనాల్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ -8 అధ్యక్షులు ఏరువ ప్రసాద్ రెడ్డి నీటిని విడుదల చేశారు. ముందుగా గంగమ్మకు పూజలు చేసి అనంతరం కేసీ కెనాల్ ద్వారా దిగువ గ్రామాల రైతులకు నీటిని విడుదల చేశారు . రైతుల కోసం పంటల సమయానికి నీటిని విడుదల చేయడంతో రైతులు హర్ష వ్యక్తం చేశారు. రైతు కళ్ళల్లో ఆనందం నింపిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కి, సీఎం నారా చంద్రబాబునాయుడుకి, రైతుల తరఫున ఏరువ ప్రసాద్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

యూట్యూబ్ ఛానల్ల పేరుతో

వసూళ్ల పర్వం

విశాలాంధ్ర - బేతంచర్ల : మండల కేంద్రమైన బేతంచెర్ల పట్టణంలో యూట్యూబ్ ఛానల్ పేరుతో వసూళ్ళ పర్వం కొనసాగుతోంది. వివరాలలోనికి వెళితే మండల కేంద్రంలోని ఓ యూట్యూబర్ మండల కేంద్రానికి సంబధించిన ఒక సెంటిమెంటల్ పేరును ఎంచుకొని, దానిలోనే మండలానికి సంబధించిన వీడియోలను అప్లోడ్ చేస్తూ, క్రమ క్రమంగా సబ్స్క్రయిబర్లను పెంచుకున్నాడు. ఇదే అదనుగా చేసుకొని మండలంలో ఏ చిన్న కార్యక్రమం జరిగినా అక్కడ వాలిపోయి వారి వీడియోలు తీసి,ఛానల్‌లో అప్లోడ్ చేసి,వారి దగ్గర నుండి డబ్బులు రూ.2 నుండి 3 వేల రూపాయలను వసూలు చేసి ఇదే ఆదాయ వనరుగా ఉపయోగించుకుంటున్నాడు. సాధారణంగా ఏ యూట్యూర్ అయినా మంచి మంచి సందేశాత్మక వీడియోలు తీసి, సబ్స్క్రయిబర్స్ పెంచుకొని,తద్వారా యుట్యూబ్ నుండి సంపాదన ఆశిస్తారే తప్పితే,ఇలా ప్రజలను వేధించి సోషియల్ మీడియా పేరుతో డబ్బులు సంపాదించడం ఏంటని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఏదేనీ ప్రైవేటు కార్యక్రమము ,పండగల ఉత్సవాలైన వినాయక చవితి వంటి వాటిల్లో వ్యక్తిగత వినాయక విగ్రహాల దగ్గర వారి పోటోలు,వీడియోలు తీయడం, అలాగే ఏదేని పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో వారి వీడియో అప్లోడ్ చేస్తే ఖచ్చితంగా దాదాపుగా రూ.3 వేల రూపాయలను చదివించాల్సిందే. ఇలాంటి కార్యక్రమాలు పూర్తిగా ప్రైవేటు పరం అయినప్పటికీ, మరి కొన్ని సంస్థలు, రాజకీయ పార్టీను సైతం వేధించేస్థాయికి వెళ్లినట్లు స్థానికుల సమాచారం. అయితే అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన కొంత మంది తమ తమ నాయకుణ్ణి బాగా సోషియల్ మీడియలో పాపులర్ చేయమని ఉత్తేజపరిస్తే, అదే పార్టీలకి చెందిన ఎక్కువ మంది నాయకులు ఆ యూట్యూబర్ డబ్బులు డిమాండ్ చేసే విషయంలో గగ్గోలు పెడుతున్నారు. పట్టణంలో ఉన్న వివిధ వాణిజ్య సముదాయాలు,మధ్యం దుకాణాలను సైతం డబ్బులు వసూలు కోసం డిమాండ్ చేసినట్లు ఆరోపణలు. ఇదిలా ఉండగా ఇటీవల ఓ విద్యా వ్యవస్థ పై వచ్చిన ఆరోపణలు, కొన్ని పత్రికల్లో వచ్చిన కథనాలను ఆధారం, మీ విద్యా వ్యవస్థలో పూర్తిగా లోపాలు ఉన్నాయి. ఏమిటి మీ పరిస్థితి, మాకు సహకరిస్తే సరి, లేకపోతే మా పై వారు, మీ వీడియోలు అప్లోడ్ చేసి, ఛానల్ లో వదలమన్నారు. అంటూ డబ్బులు డిమాండ్ చేయడం తో ఆ యాజమాన్యం ఏమిటి మీ దౌర్జన్యం, నీ ఇష్టమొచ్చినట్లు చేసుకో అంటూ ఎదురు దాడి చేయడం తో,చేసేదేమీ లేక వెను దిరిగినట్లు సమాచారం. వీటి తో పాటు మండల కేంద్రం లోని ఓ రెండు ప్రభుత్వ కార్యలయాల ఉన్నతాధికారులు సైతం తమ కార్యాలయాలపై ఆరోపణలు వస్తే, ఆ సమస్య ను పరిష్కరించే క్రమంలో ప్రింట్ మీడియాను కాదని, కేవలం ఆ యూట్యూబర్ ను దగ్గర పెట్టుకొని వేడియోలు తీసి, వారి ఛానల్‌లో అప్లోడ్ చేపించుకోవడం ఏమిటని పట్టణ, మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ప్రసార సాధనాలు, జర్నలిజంను అదికారులు సహకరించాల్సింది పోయి, ఇలా ఎటువంటి ప్రభుత్వ గుర్తింపు, ధ్రువీకరణ లేని సోషియల్ మీడియాను ప్రభుత్వ అధికారులు సైతం సహకరించడం గమనార్హమంటూ పలువురు జర్నలిస్టులు, వివిధ ప్రజా సంఘాలు నాయకులు ఖండించడం కొసమెరుపు.

తాగు, సాగు నీటి వసతిని కల్పించాలి

విశాలాంధ్ర- నందికొట్కూరు : నియోజకవర్గం పరిధిలోని ప్రజానీకానికి త్రాగు, సాగునీరు అందించాలని సీపీఐ జిల్లా నాయకులు రఘు రామమూర్తి అన్నారు. బుధవారం పట్టణంలోని పటేల్ కూడలిలో సాయంత్రం ఐదు గంటల సమయంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల త్యాగంతో శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం చేపట్టడం జరిగిందని, వేల ఎకరాల భూములు కోల్పోయి చీకటి జీవితాన్ని గడుపుతూ రాష్ట్రానికి వెలుగులు నింపేందుకు కృషి చేశారన్నారు. నియోజకవర్గంలోని పోతిరెడ్డిపాడు, బానకచర్ల, మల్యాల హంద్రీనీవా ఎత్తిపోతల పథకం, తెలుగు గంగ కాలువల ద్వారా రాష్ట్రంలోని ఇతర జిల్లాల తోపాటు, తమిళనాడుకు నీటిని తరలిస్తున్నారని, ఈ ప్రాంత ప్రజలకు తాగు సాగునీటిని అందించడంలో పాలకులు ఘోరంగా విఫలమయ్యారని విమర్శించారు. అలగనూరు రిజర్వాయర్ కట్ట తెగిపోయి ఏడేళ్ల కావస్తున్నప్పటికీ ఇప్పటివరకు మరమ్మత్తులు చేపట్టకపోవడం శోచనీయమన్నారు. గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న సమయంలో పట్టణానికి తాగునీటిని సరఫరా చేసేందుకు ట్యాంకుల నిర్మాణం పైపులైను ఏర్పాటు చేసి నీటిని అలగనూర్ రిజర్వాయర్ నుండి పంపిణీ చేసేందుకు నిధులు విడుదల చేసినప్పటికీ ఇప్పటివరకు పూర్తి చేయలేని పరిస్థితి నెలకొందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ప్రజలకు తాగునీటిని అందజేయడంతో పాటు, మెట్ట భూములకు సాగునీటి వసతిని కల్పించి వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయాలని, తంగడంచ స్టేట్ ఫారం భూములలో వ్యవసాయ కళాశాలను ఏర్పాటు చేయడంతో పాటు రైతులకు ఉపయోగపడేలా విత్తన ఉత్పత్తికి వినియోగించుకోవాలని డిమాండ్ చేశారు.పట్టణంలో ప్రస్తుతం ఉన్న 30పడకల ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా మార్చాలని, పట్టణంలో గత 25 ఏళ్లుగా అద్దె భవనంలో నడుస్తున్న గ్రంథాలయానికి నూతన భవనాన్ని నిర్మించాలన్నారు. పట్టణం నుండి పగిడాలకు వెళ్లే రహదారిని రెండు లైన్ల రహదారిగా నిర్మించాలన్నారు. 38 రకాల హమాలి వృత్తులపై ఆధారపడి జీవనం సాగిస్తున్న హమాలీలకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి వారి అభివృద్ధికి కృషి చేయాలి భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని, 42 వేల మంది కార్మికులకు పరిహారం కోసం దరఖాస్తు చేసుకున్న వారికి మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు. ఏఐటీయూసీ పట్టణ నాయకులు కే సుంకన్న, అన్వర్ భాష, గంధం రాజు, ప్రదీప్, మాబు, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ మండల కార్యదర్శిగా శివయ్య

విశాలాంధ్ర - బనగానపల్లె : మంగళవారం పట్టణంలోని ఆంజనేయ స్వామి గుడిలో జరిగిన సిపిఐ మహాసభలో సిపిఐ నంద్యాల జిల్లా కార్యదర్శి రంగనాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు పి.సుంకయ్య మండల సిపిఐ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎంపిక చేయడం జరిగింది. సీపీఐ మండల కార్యదర్శిగా పతే నగరం గ్రామానికి చెందిన అక్కన్నగారి శివయ్య, సభ్యులుగా సుబ్బారెడ్డి, సంజీవులు, బాలకృష్ణ, ఎర్రిస్వామీ, కుళ్లాయి స్వామి, ఖాదర్, శివ నాగయ్య, మద్దిలేటి, సుబ్రహ్మణ్యం ఎన్నుకున్నారు. నూతన సిపిఐ మండల కార్యదర్శిగా శివయ్య మాట్లాడుతూ మండల కార్యదర్శిగా ఎన్నుకున్న రాష్ట్ర నాయకులకు, జిల్లా నాయకులకు స్థానిక నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

పేదరికంలేని సమాజమే పీ4 లక్ష్యం

విశాలాంధ్ర - శిరివెళ్ల : పేదరికం లేని సమాజమే లక్ష్యంగా హై ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో చేపట్టిన పీ4 సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ విజయకృష్ణన్ గ్రామ,వార్డు సచివాలయాల సిబ్బందిని ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ పీ4 సర్వేపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పేదలకు ఆర్థిక సాధికారత చేకూర్చడం, జీవన ప్రమాణాల్లో అట్టడుగు స్థాయిలో వున్న 20శాతం మందిని గుర్తించి పేదరికాన్ని దూరం చేయడం లక్ష్యమని తెలిపారు. ఇందుకు అనుగుణంగా ఈ నెల 8వ తేదీ నుంచి 28వ తేదీ వరకు ఇంటింటా సర్వే జరపాలని సూచించారు. ఈ సర్వే కారణంగా ప్రభుత్వ పథకాల అమలుపై ఎటువంటి ప్రభావం ఉండదని స్పష్టం చేశారు. సర్వేలో పేర్కొన్న 27ప్రశ్నలకు సమాధానాలను సంబంధిత యాప్‌లో నమోదు చేయాలని ఎంపిడిఓ శివ మల్లేశ్వరప్ప తెలిపారు.

మధ్యవర్తిత్వం ద్వారా తగాదాలకు శాశ్వత పరిష్కారం



విశాలాంధ్ర - ఆత్మకూరు రూరల్ : పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ నుండి గౌడ్ సెంటర్ ,నంద్యాల టర్నింగ్ మీదుగా జడ్జితో కలిసి లాయర్లు, అంగన్వాడీ వర్కర్లతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జ్ రాహుల్ అంబేద్కర్ మాట్లాడుతూ లోక్ అదాలత్ అనేది కేసులను సామరస్యంగా పరిష్కరించుకోవడానికి ఒక వేదిక అని ఇది కోర్టులో లేదా కోర్టుకు వెళ్లే ముందు కేసులను పరిష్కరించడానికి ఒక మంచి అవకాశం అని లోక్ అదాలత్‌లో, రాజీ పడదగిన కేసులు, సివిల్ కేసులు, కుటుంబ వివాదాలు,బ్యాంకులకు సంబంధించిన కేసులు, మోటారు వాహన ప్రమాదాలకు సంబంధించిన కేసులు, ఇతర చిన్న చిన్న క్రిమినల్ కేసులు పరిష్కరించబడతాయి. లోక్ అదాలత్‌లో కేసును పరిష్కరించుకోవడం ద్వారా, మీరు సమయం, డబ్బు ఆదా చేసుకోవచ్చు. లోక్ అదాలత్ అనేది కేసులను సామరస్యంగా పరిష్కరించుకోవడానికి ఒక వేదిక. ఇది కోర్టులో లేదా కోర్టుకు వెళ్లే ముందు కేసులను పరిష్కరించడానికి ఒక మంచి అవకాశం అని దీనిని సద్వినియోగం చేసుకోవడానికి కోర్టు అధికారులను సంప్రదించాలని అన్నారు.

25 వరకు పీ4 గ్రామ సభలు

విశాలాంధ్ర- కొలిమిగుండ్ల : మండలంలోని ఆయా గ్రామ సచివాల యాల నందు బంగారు కుటుంబాల దత్తత కోసం ఈనెల 25వరకు పీ4 గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు బుధవారం ఎంపీడీవో ప్రసాద్ రెడ్డి ప్రకటనలో తెలిపారు. పేదల అభివృద్ధి కోసం చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పీ4 పథకంలో భాగంగా గ్రామసభలు చేపడు తున్నామని తెలిపారు. అయా గ్రామాల పరిధిలో ఆదర్శ కుటుం బాలుగా ఎంపికైన వారు బంగారు కుటుంబాలను దత్తత తీసుకొనుట కును గ్రామసభలు చేపట్టమన్నారు. మండల పరిధిలోని 16 గ్రామ సచివాల యాల యందు నిర్వహించే గ్రామ సభలలో గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్లుగా ఎంపీడీవో, తాసిల్దార్, డిప్యూటీ ఎంపీడీవో, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ, పంచాయతీరాజ్ ఏఈ, హౌసింగ్ ఏఈ తదితర అధికారులు పాల్గొంటారన్నారు. అధికారులందరూ తప్పనిసరిగా పాల్గొని గ్రామ సభలను విజయవంతం చేయాలని తెలిపారు.

కళామతల్లి ముద్దుబిడ్డ శివుడు ఎన్నికపట్ల హర్షం

విశాలాంధ్ర-డోన్ : బనగానిపల్లి సీపీఐ కళామతల్లి ముద్దుబిడ్డ మండల కార్యదర్శి శివుడు ఎన్నికపట్ల హర్షం ఏపీ ప్రజానాట్యమండలి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం డోన్ పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి ఉమ్మడి కర్నూల్ జిల్లా కళకారులుగా మేము 2004 ఎన్నికల సమయల్లో “బాబుగారి బాగోతం” అనే నృత్య నాటికని ప్రదర్శించే వారమని, అ నాటికలో నాది (కోయలకొండ నాగరాజు) చంద్రబాబు నాయుడు పాత్ర అని, అ ప్రదర్శన చుసిన అక్కన్నగారి శివుడు మా కళలకు ఆకర్శితుడై అప్పటి నుండి నేటి వరకు ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలిలో సభ్యులుగా ఉన్నాడని, ఉమ్మడి కర్నూల్ జిల్లా ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా గౌరవ అధ్యక్షులు కోయలకొండ నాగరాజు, నంద్యాల జిల్లా అధ్యక్షులు మిద్దె వాసు, కె.ప్రభాకర్‌లు తెలిపారు. మంగళవారం జరిగిన సీపీఐ బనగానపల్లె మండల 7వ మహాసభలలో శివయ్యని మండల కార్యదర్శిగా ఎన్నుకోవడం చాలా సంతోషం అని శివయ్యా సొంత గ్రామం బనగానపల్లె మండలం, పతే నగర్ అనే చిన్న గ్రామం (యాగంటి కొండ పైన) అని నిరంతరం ప్రజల కోసం పని చేస్తున్న శివయ్యను ఎన్నుకున్న శుభ సందర్బంగా హర్షం వ్యక్తం చేస్తున్నామని వారు తెలిపారు.

యూరియా అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు

విశాలాంధ్ర-అవుకు: ఎరువుల దుకాణా యజమా నులు యూరియాను అధిక ధరలకు విక్రయిస్తే చట్టపర మైన చర్యలు తీసుకుంటాము అని మండల వ్యవసాయ అధికారి కలిమున్నిసా అన్నారు. బుధవారం పట్టణం లోని కిరణ్ ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ దుకాణంలో మండల వ్యవసాయ అధికారి కలిమున్నీసా ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబడిన సమాచారం మేరకు దుకాణంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించామని అన్నారు. ఇన్వాయిస్, స్టాక్ రిజిస్టర్ సరిగా లేనందున 1170 ప్యాకెట్ల యూరియా మరియు 570 ప్యాకెట్ల కాంప్లెక్స్ ఎరువుల అమ్మకాలను తాత్కాలికంగా నిలుపుదల చేశామని అన్నారు. యూరియాను అధిక ధరలకు అమ్మితే రసాయనక ఎరువుల చట్టం 1985, నిత్యావసర వస్తువుల చట్టం 1955 ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

సంపన్న కుటుంబాలుగా మార్చడమే ధ్యేయం

విశాలాంధ్ర - మిడుతూరు : బంగారు కుటుంబాలను సంపన్న కుటుంబాలుగా మార్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మండల ప్రత్యేక అధికారి జాకీర్ హుస్సేన్ అన్నారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో దశరథ రామయ్య అధ్యక్షతన బంగారు కుటుంబాలపై మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి మాట్లాడుతూ గ్రామంలో అధిక సంఖ్యలో మార్గదర్శులను గుర్తించి, బంగారు కుటుంబాలను వారికి మ్యాపింగ్ చేయాలని ఆదేశించారు. మండలంలో 1163 బంగారు కుటుంబాలను గుర్తించామని, గుర్తించిన బంగారు కుటుంబాలను సంపన్న కుటుంబాలుగా మార్చవలసిన బాధ్యత మండల స్థాయి అధికారులు గ్రామ పెద్దలు భూస్వాములు బాధ్యత తీసుకోవాలసిన ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓపై జున్నిసా బేగం, ఐసిడిఎస్ సూపర్వైజర్ రేణుకాదేవి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పండ్ల తోటల పెంపకాన్ని ప్రోత్సహించండి

విశాలాంధ్ర- కోవెలకుంట్ల : పట్టణ పరిధిలోని మార్కెట్ యార్డ్ నందు బుధవారం క్లస్టర్‌లోని ఏడు మండలాల సిబ్బందితో డీడబ్ల్యూ ఎమ్ఏ పాజెక్ట్ డైరెక్టర్ సూర్యనారాయణ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా వీలైనంత ఎక్కువ మందికి పండ్ల తోటలను నాటుకునే ఆసక్తి గల రైతులను గుర్తించాలని ఆయన తెలిపారు. గ్రామాలలో ఎక్కడబడితే అక్కడ దిబ్బలు వేయకుండా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఉపయోగించుకొని కంపోస్ట్ పిట్లను ఏర్పాటు చేయవలసినదిగా సిబ్బందికి సూచించారు. శ్రామిక బడ్జెట్ 100శాతం లక్ష్యాన్ని చేరుకోవాలని తెలిపారు. అర్హత ఆసక్తి ఉన్న పశువులు ఉన్న రైతులకు పశుగ్రాస గడ్డి పెంపకంనకు అవగాహన కల్పించవలెను ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఏపీడి సిహెచ్.వీర సాంబశివరావు, ఏపీవోలు, ఈసీలు, టెక్నికల్ అసిస్టెంట్‌లు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

మొక్కజొన్నలో కత్తెర వ్యాధికి నివారణ పద్ధతులు

విశాలాంధ్ర - వెలుగోడు : మండలంలోని వేల్పనూరు, రేగడగూడూర్ గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం నిర్వహించడం జరిగిందని వ్యవసాయ అధికారిణి స్వాతి పేర్కొన్నారు. స్థానిక రైతు భరోసా కేంద్రాల్లో రైతులతో మాట్లాడుతూ మొక్కజొన్న పంటలలో యాజమాన్య పద్ధతులు గురించి వివరించారు. మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు వ్యాధి సోకిందని, వాటి నివారణకు ఇమామెక్టిన్ బెంజోయేట్ 0.4 గ్రాములు లీటర్ నీటికీ కలిపి పిచికారి చేయాలని తెలిపారు. పైరు బెట్ట దశలో ఉన్నప్పుడు నానో యూరియా 500 ఎం. ఎల్ ఎకరానికి లేదా మల్టి కె 1/2 కె.జి ఎకరానికి పిచికారి చేసుకోవడం వలన బెట్ట పరిస్థితి నుంచి పంటను కాపాడుకొనవచ్చునని తెలిపారు. గ్రామంలో ఉన్న కౌలు రైతులు తప్పనిసరిగా గ్రామ రెవెన్యూ అధికారులు సంప్రదించి కౌలు కార్డుల కొరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్యూచర్ జనరల్ కంపెనీ ఇన్సూరెన్సు ఏజెంట్ మున్వార్, రైతు సేవ కేంద్ర సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

కేంద్రమంత్రి బండి సంజయ్ క్షమాపణ చెప్పాలి

ముస్లిం హక్కుల పోరాట సమితి..

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : కేంద్రమంత్రి బండి సంజయ్ ముస్లింలకు క్షమాపణ చెప్పాలని ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ఎండీ యూనుస్ బుధవారం డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వం బండి సంజయ్‌ను పార్టీ నుంచి, మంత్రి పదవి నుంచి వెంటనే తొలగించాలని, ముస్లింల రిజర్వేషన్లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బండి సంజయ్‌ను కేంద్ర మంత్రి పదవి నుండి తీసేయాలని, బిజెపి పార్టీలో కూడా చాలామంది ముస్లిం సోదరులు సేవలు చేస్తున్నారని, మా ముస్లింల మనోభావాలు దెబ్బతీసే విధంగా బండి సంజయ్ మాట్లాడడం చాలా దారుణమన్నారు. తెలంగాణలో జరిగే కౌన్సిలర్ ఎన్నికల్లో బిజెపిని చిత్తుగా ఓడిస్తామని, ముస్లింలను బిసి ఈ నుంచి తొలగిస్తేనే బిల్లుకు మద్దతు ఇస్తామని చెప్పడం ఎంత దుర్మార్గము, నువ్వు ఇస్తే ఎంత.. ఇయ్యకుంటే ఎంత ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడు.. బండి సంజయ్ ముస్లింల ఓట్లతో గెలిచి మాకు వెన్నుపోటు పొడుస్తున్నావు, నువ్వు మాకు పది పర్సెంట్ కాదు రాజ్యాంగం దామాషా ప్రకారం 15 శాతం ఇవ్వాలని ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ ఎండీ యూనుస్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు హుస్సేన్, జిల్లా జాయింట్ సెక్రెటరీ అబ్దుల్ సుభాన్, జిల్లా గౌరవాధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్, నాయకులు అహ్మద్ హుస్సేన్ పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 17, జూలై 2025

సీఎం పర్యటనకు భద్రతా ఏర్పాట్లు చేయండి

విశాలాంధ్ర బ్యూరో – కర్నూలు : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన సందర్భంగా కర్నూలు ఎయిర్పోర్ట్ లో పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జిల్లా ఎస్పీ విక్రాంత్‌పాటిల్ అధికారులను ఆదేశించారు. ఈ నెల 17న నంద్యాల జిల్లా మల్యాల వద్ద హెచ్ఎన్ఎస్ఎస్ నుండి నీటిని విడుదల చేసే కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొననున్న సందర్భంగా తొలుత ముఖ్యమంత్రి కర్నూలు విమానాశ్రయానికి చేరుకోనున్నందున బుధవారం జిల్లా కలెక్టర్ ఎయిర్‌పోర్టులో ఏర్పాట్లను ఎస్పీ విక్రాంత్ పాటిల్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎయిర్‌పోర్టులో పకడ్బందీగా బందోబస్తు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఎస్పీకి సూచించారు. ఎయిర్‌పోర్టులో సేఫ్ రూమ్ ఏర్పాటు చేయాలని, మెడికల్ టీమ్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, ఓర్వకల్లు పీహెచ్‌సీలో సేఫ్ రూమ్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డీఎంహెచ్‌ఓను ఆదేశించారు. అగ్నిమాపక వాహనాలను సిద్ధంగా ఉంచుకోవాలని కలెక్టర్ అగ్నిమాపక శాఖ అధికారిని ఆదేశించారు. లాంజ్‌లో తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆర్ అండ్ బీ ఎస్ఈని ఆదేశించారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లలో భాగంగా రోడ్డు మార్గంలో వెళ్లేందుకు వీలుగా కాన్వాయ్‌లో వాహనాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ డీటీసీని ఆదేశించారు. రోడ్డు మార్గంలో ఏవైనా మరమ్మతులు ఉంటే చేయించాలని కలెక్టర్ ఆర్ అండ్ బీ ఎస్ఈని ఆదేశించారు. కార్యక్రమంలో ఎయిర్‌పోర్టు డైరెక్టర్ విద్యా సాగర్, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, ఆర్‌అండ్ బీ ఎస్ఈ మహేశ్వర రెడ్డి, ఇంచార్జీ డీఎంహెచ్‌వో డా.భాస్కర్ రాజు, డీటీసీ శాంత కుమారి, అగ్నిమాపక శాఖ అధికారి అవినాష్ జయసింహ, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ జిల్లా మహా సభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర బ్యూరో – కర్నూలు : ఆగస్టు 9,10,11 తేదీలల్లో జరుగు కర్నూలు జిల్లా సీపీఐ 24వ మహా సభలను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా ఆహ్వాన సంఘం కోశాధికారి ఎస్.మునెప్ప, సీపీఐ జిల్లా ఆహ్వాన సంఘం అధ్యక్షులు కె.జగన్నాధంలు కోరారు. బుధ వారం సీఆర్ భవన్‌లో 24వ జిల్లా మహాసభల కంపత్రాలను విడుదల చేశారు. వారు మాట్లాడుతూ జిల్లా మహా సభలను ఎంతో ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాయలసీమ ముఖద్వారం, ఉద్యమాల ఖిల్లా కర్నూలు జిల్లాలో జిల్లా మహాసభలను నిర్వహించడం మొదటి సారి కాకపోయినా జిల్లాలో పెత్తందారి విధానంకు, బడుగు బల హీన వర్గాలకు అండగా, సాగునీరు, తాగు నీటి ప్రాజెక్టుల కోసం, విద్యార్థి, రైతు, మహిళా ఉద్యమాలు నిర్వహించిన పార్టీ సీపీఐ అన్నారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న గుండ్రేవుల, వేద వతి, ఆర్డీఎస్ ప్రాజెక్టుల నిర్మాణం కోసం, పశ్చిమ ప్రాంతాలలో వ్యవసాయ కూలీలు, రైతుల వలస నివారణ కోసం శాశ్విత పరిష్కారంపై ఈ మహాసభల్లో చర్చించి భవిష్యత్ కార్యచరణ నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు. మహాసభ సందర్భంగా బారీ ప్రదర్శన, బహిరంగ సభ జరుగుతుందన్నారు. మహాసభ విజయవంతానికి పార్టీ శ్రేయోభిలాషులు, పెద్దలు, దాతలు సహకరించాలన్నారు. సీపీఐ నగర సహాయ కార్యదర్శులు జి.చంద్రశేఖర్, డి.శ్రీనివాస రావు, సి.మహేష్, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాసులు, నగర కార్యవర్గ సభ్యులు నాగరాజు, భీసన్న, భద్రకుమార్, నల్లన్న, అన్వర్ పాల్గొన్నారు.

పెండింగ్‌లో ఉన్న వేతనాలను చెల్లించాలి

విశాలాంధ్ర–పత్తికొండ: ఉపాధి హామీ కూలీలకు పెండింగ్‌లో ఉన్న వేతనాలను తక్షణమే చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.నభీరసూల్ డిమాండ్ చేశారు. బుధవారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు పనిముట్లు పంపిణీ చేయాలని, పని ప్రదేశంలో మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పని దినాలను 200 రోజులకు పెంచి, కనీస వేతనం రూ.700 ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం ఏపీవో వెంకటేశ్వర్లుకు వినతి పత్రం అందజేశారు. వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ అధ్యక్షులు వెంకటరామి రెడ్డి, సీపీఐ మండల కార్యదర్శి యు.కారుమంచి, మద్దికేర మండల కార్యదర్శి నాగరాజు, ప్రజా సంఘాల నాయకులు గురుదాస్, కారన్న, నెట్టికంట య్య, మాదన్న, కోదండ, రాజప్ప, నరసింహులు, బాబా ఫక్రుద్దీన్ పాల్గొన్నారు.

జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర – కోడుమూరు: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తోన్న ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలపై అనునిత్యం పోరాడుతూ, పేదప్రజలకు అండగా నిలబడే భారత కమ్యూనిస్ట్ పార్టీ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి రాజు,పట్టణ కార్యదర్శి శేషుకుమార్ లు కోరారు.బుధవారం పట్టణంలోని స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి సీపీఐ జిల్లా మహాసభల గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి రాజు, పట్టణ కార్యదర్శి శేషుకుమార్ లు మాట్లాడుతూ ఆగస్టు 9, 10, 11 తేదిలల్లో సిపిఐ జిల్లా మహాసభలు కర్నూలులో జరుగుతున్నాయన్నారు. మహాసభలను జయప్రదం చెయ్యాలని పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. కర్నూల్లో 9న బహిరంగ సభ 10, 11వ తేదీల్లో ప్రతినిధుల మహాసభ ఉంటుందన్నారు. ఈ సమావేశంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి దూల్ల భాస్కర్, పట్టణ సహాయ కార్యదర్శి రాముదు, సులోచనమ్మ, హమాలీ సుంకన్న, వెంకటేశ్వర్లు, మధు పాల్గొన్నారు.

విద్యారంగ పరిరక్షణకై ఉద్యమాలు చేపడుదాం

విశాలాంధ్ర–పత్తికొండ: విద్యారంగ పరిరక్షణకై ఉద్యమాలు చేపడుదామని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న పిలుపు నిచ్చారు. బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రమైన పత్తికొండలో బాలికల మేనేజ్మెంట్ వసతి గృహాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఇంటర్ విద్యార్థులకు వడ్డించే మధ్యాహ్నం భోజనంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, ఖాళీ ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలన్నారు. **నూతన కమిటీ ఎన్నిక:** ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. కళాశాల కమిటీ అధ్యక్షులుగా బాలు, ఉపాధ్యక్షులుగా మనోహర్, కార్యదర్శిగా రంగస్వామి, సహాయ కార్య దర్శులుగా ధనుంజయ సహాయ కార్యదర్శులుగా గణేష్, రాజు, అఖిల్‌తో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. మండల కార్యదర్శి శివ, పట్టణ కార్యదర్శి వినోద్, నాయకులు మాబాష, రవి, చరణ్ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తం ఉండాలి

విశాలాంధ్ర – నందవరం: సీజనల్ వ్యాధులపై ప్రజలందరు అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ రఘురామిరెడ్డి, ఇమ్యునైజేషన్ ఆఫీసర్ నాగ ప్రసాద్‌లు అన్నారు. బుధవారం ముగతి గ్రామంలో డాక్టర్ శ్రీలేఖ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపును నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ విరుపాక్షి రెడ్డి భార్య ఆనందమ్మ ఆకస్మిత మృతితో డెంగ్యూ లక్షణాలు ఉన్నాయని, ప్రజలు అనుకోవడంతో మెడికల్ క్యాంపును ఏర్పాటు చేసి, ఆనందమ్మ మెడికల్ రిపోర్టులను పరిశీలించడం జరిగిందని, రిపోర్టులో కూడా స్పష్టంగా డెంగ్యూ లక్షణాలు ఉన్నట్లు తెలియలేదన్నారు. అయినా గ్రామంలో ప్రతి వీధిని తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పించామని, ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని మెడికల్ క్యాంపును ఏర్పాటు చేశామన్నారు. వర్షాకాలంలో సిజినల్ వ్యాధులు ప్రబలు తాయని, అందుకు ప్రజలు తాగినీటిని వేడి చేసుకుని చల్లార్చిన తర్వాత వడపోసి, తాగాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలను కోరారు.

పది గ్రాముల కొకేన్ మత్తు పదార్థం స్వాధీనం

విశాలాంధ్ర – క్రిష్ణగిరి : పది గ్రాముల కోకైన్ అనే మత్తు పదార్థం స్వాధీనం చేసుకొని వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు వెల్దుర్తి సీఐ మధుసూదన్ రావు తెలిపారు. బుధవారం ఆయన తన కార్యాలయంలో పాత్రికేయులతో మాట్లాడుతూ అమకతాడు టోల్ ప్లాజా మంజీరా హెూటల్ దగ్గర బెల్లం అఖిల్ చౌదరి అనే యువకుడు నుంచి పది గ్రాముల కోకైన్ అనే మత్తు పదార్థం స్వాధీనం చేసుకొని ఆ వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు ఆయన తెలిపారు. హైదరాబాద్‌కు వెళ్తూ 44వ జాతీయ రహదారి మంజీర హెూటల్ దగ్గర దిగాడని గుర్తించడంతో జిల్లా ఎస్పీ విక్రాంత్ పటేల్, పత్తికొండ డిఎస్పి వెంకట రామయ్య ఆదేశాలతో వెల్దుర్తి ఎస్ఐ అశోక్ క్రిష్ణగిరి ఎస్సై కృష్ణమూర్తి పోలీస్ సిబ్బందితో వెళ్లి, పది గ్రాముల కోకైను మత్తు పదార్థమును స్వాధీనం చేసుకొని వ్యక్తిని అరెస్ట్ చేసి తనపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

నాసాలో సత్తాచాటిన శ్రీ చైతన్య విద్యార్థులు

విశాలాంధ్ర – కర్నూలు ఎడ్యుకేషన్: నగరంలోని శ్రీనగర్ కాలనీలో ఉన్న శ్రీచైతన్య పాఠశాలలో చదువుతున్న 35 మంది విద్యార్థులు నాసా ఒమాలయా ప్రాజెక్ట్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ చాటారు. అందులో 8 మంది విద్యార్థులు నాసాలో అంతర్జాతీయ స్థాయిలో మొదటి బహుమతిని కైవసం చేసుకున్నారు. జాతీయ నాసా స్థాయిలో మొదటి స్థానంలో ప్రతిభను కనబరచిన విద్యార్థులను ఉద్దేశించి శ్రీచైతన్య పాఠశాల ఏజీఎం సురేష్, విద్యార్థులకు నాసా వారు పంపిన షీల్డ్‌లను మెడల్స్‌లను, సర్టిఫికెట్స్‌ను అందజేసి విద్యార్థులను అభినందించి ఈ సందర్భంగా వారు మాట్లాడారు. విద్యార్థులను అంతరిక్ష పరిశోధన రంగంలో విజ్ఞానాభివృద్ధి సాధించడానికి నాసా కార్యక్రమాలు ఎంతగానో తోడ్పడతాయని తెలిపారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డాక్టర్ అమృత, పాఠశాల ఆర్ఐ రామాంజనేయులు, ప్రిన్సిపాల్ సుహాసిని, కోఆర్డినేటర్ నాగేశ్వర్ రావు, అకడమిక్ డీన్ హుస్సేన్, నాసా ఇంచార్జి స్వాతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డీఈఎఫ్ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయండి

విశాలాంధ్ర – ఆదోని రూరల్: దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలపై అలుపెరుగని పోరాటాలు చేస్తున్న డీఈఎఫ్ దివ్యాంగుల సంఘం ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఈనెల 22న కర్నూలు నగరంలో శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో జరుపుకోవడం జరుగుతుందని, రాష్ట్ర నలమూలలో ఉన్న దివ్యాంగులు వేడుకలను జయప్రదం చేసేందుకు సన్నద్ధం కావాలని డీఈఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కమతం వెంకటేష్ పిలుపునిచ్చారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ దివ్యాంగుల ఆత్మగౌరవాన్ని చాటి చెప్పేలా సాధికారతే లక్ష్యంగా పోరాటాలు చేయాలని కోరారు. ఆవిర్భావ దినోత్సవం వేడుకలకు ముఖ్య అతిథులుగా ఉన్నత స్థాయి అధికారులు, వివిధ రాజకీయ పార్టీల, ప్రజా సంఘాల నాయకులు పాల్గొని మేదస్సుతో కార్యక్రమంలో ప్రసంగించడం జరుగుతుందన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో...

సీపీఐ 24వ జిల్లా మహాసభలను జయప్రదం చేద్దాం

విశాలాంధ్ర – ఆదోని : ఆగస్టు 9, 10 తేదీల్లో కర్నూల్ నగరంలో జరుగు సీపీఐ 24వ జిల్లా మహా సభలకు జిల్లా నలుమూలల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య పిలుపునిచ్చారు. బుధవారం సీపీఐ కార్యాలయంలో పట్టణ, మండల సమితి ఆధ్వర్యంలో ఆహ్వాన సంఘం కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా గిడ్డయ్య మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పెద్ద ఎత్తున పోరాటాలకు సంసిద్ధం కావాలని, ప్రజలకి ఇచ్చినటువంటి సూపర్ 6 పథకాలను అమలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం విస్మరించిందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాల అయినప్పటికీ పేదలకు ఎలాంటి సంక్షేమ పథకాలు అందించడంలో పూర్తిగా విఫలం చెందిందని, కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా బీజేపీ పాలన సాగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధికి నిధులు కేటాయించకుండా చేశారని మండిపడ్డారు. ఆగస్టు నెలలో జరిగే జిల్లా మహాసభలలో రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న వ్యతిరేకతపై కార్యక్రమాలను రూపకల్పన చేసుకుని మరింత పోరాటానికి దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అజయ్ బాబు, పట్టణ, మండల కార్యదర్శి టి వీరేష్, కల్లుబావిరాజు, జిల్లా సమితి సభ్యులు సుదర్శన్, విజయ్, పట్టణ సహాయ కార్యదర్శి కొత్తూరు గంగన్న, రమేష్, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ, రైతు సంఘం నాయకులు బసాపురం గోపాల్, మదిరి ఎల్లప్ప, ఏఐటీయూసీ జిల్లా సమితి సభ్యులు షేక్షావలి పాల్గొన్నారు.

నగరానికి కొత్త శోభ తేవాలి : మంత్రి టీజీ భరత్

విశాలాంధ్ర – కర్నూలు సిటీ : నగరాన్ని ఆధునిక హంగులతో తీర్చిదిద్ది కొత్త శోభ తేవాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. బుధవారం రాష్ట్ర ప్రభుత్వ అతిథి గృహంలో మున్సిపల్ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. నూతన కమిషనర్ పి.విశ్వనాథపై ఉన్నతాధికారుల్లో మంచి అభిప్రాయం ఉందని, పనితీరు బాగుంటుందని మంత్రి కితాబిచ్చారు. విశాఖపట్నం తరహాలో నగరాన్ని తీర్చిదిద్దేందుకు కలిసికట్టుగా పనిచేయాలని మంత్రి సూచించారు. తమ ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర కాలం పూర్తి అయిందని, ఇక మిగిలిన మూడున్నరేళ్ళలో, అభివృద్ధి పనులను పూర్తి చేయడంలో ఎట్టిపరిస్థితుల్లోనూ కాలయాపన చేయొద్దని స్పష్టం చేశారు. పనులకు భూమిపూజ చేసిన తర్వాత నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అనంతరం గత సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాల పురోగతిపై మంత్రి ఆరా తీశారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాల్సిందేనని, పనులు పటిష్టంగా ఉండేందుకు ఇంకా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాజ్ విహార్ సమీపంలోని ఎల్లమ్మ గుడి నుండి జమ్మి చెట్టు వరకు హంద్రీ నది ఒడ్డున నిర్మిస్తున్న రహదారి పనులను వేగవంతం చేయాలన్నారు. ఆస్తి పన్ను, ట్రేడ్ లైసెన్స్ రుసుముల మొండి బకాయిల వసూళ్లకు ప్రత్యేక యాక్షన్ ప్లాన్ అమలు చేయాలన్నారు. పార్కుల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించాలని, ఆగస్టు ఆఖరు నాటికి పార్కుల్లో మరమ్మత్తులు పూర్తి చేయాలని ఆదేశించారు. రహదారులపై ఎక్కడా గుంతలు కనబడకుండా ఎప్పటికప్పుడు పూడ్చడానికి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. రహదారుల విస్తరణ పనులు జాప్యం చేయొద్దని, స్థలం కోల్పోయే బాధితులతో త్వరితగతిన మాట్లాడి, నష్టపరిహారం అందించి, త్వరగా విస్తరణ పనులను చేపట్టాలని ఆదేశించారు. డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, మేనేజర్ చిన్న రాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఆర్ఓ జునైద్, ఇంచార్జీ ఎస్ఈ శేషసాయి, ఎంఈ లీలా ప్రసాద్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

బాబు షూరిటీ.. మోసం గ్యారంటీ

విశాలాంధ్ర–వెల్దుర్తి: మండల కేంద్రంలోని వైసీపీ కార్యాలయంలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పత్తికొండ కంగాటి శ్రీదేవి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచింది. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను విస్మరించిందన్నారు. పాలకులు సంక్షేమం, అభివృద్ధిని మరిచిపోయారు. ప్రభుత్వంపై దండయాత్ర చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు. ఇక నుంచి ఊరూరా నిలదీస్తారు అని అన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు రేపటి నుంచి ప్రతి గ్రామానికి వెళ్లి ఎన్నికల ముందు టీడీపీ నాయకులు ప్రతి ఇంటికి ఇచ్చిన బాండ్లను, ఎన్నికల మేనిఫెస్టోను చూపించాలన్నారు. రెడ్ బుక్ రాజ్యాంగం పేరుతో అక్రమ కేసులు బనాయిస్తే బెదిరిలేదన్నారు. వైసీపీ రాష్ట్ర కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్ రెడ్డి, జెడ్పీటీసీ సుంకన్న, సర్పంచ్ శైలజ, మండల కన్వీనర్ రవి రెడ్డి, ఆర్టీఐ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సర్వారాజపురం వెంకటేశ్వర్ రెడ్డి, బోయినిపల్లె అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

పందుల పోషణకు స్థలం కేటాయింపు

విశాలాంధ్ర – కర్నూలు సిటీ : నగరంలో పందుల బెడద నివారణకు నగరపాలక సంస్థ చర్యలు తీసుకుంటుంది. సోమవారం నగరపాలక కార్యాలయంలో యూఎల్‌బీ స్థాయి మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు పందుల పెంపకపుదారులు బస్తిపాడు నందు 362, 552 సర్వే నెంబర్ల నందు 4.15 ఎకరాల భూమిని ప్రభుత్వం కేటాయించిందని, పందులను పెంపకపుదారులు అక్కడికి తరలించాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మేయర్ బీవై రామయ్య, కమిషనర్ పి.విశ్వనాథ, డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పరిషత్ హైస్కూల్‌ను విశ్రాంత ఐజీ దత్తత

విశాలాంధ్ర – సి.బెళగల్ : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను దత్తత తీసుకొని విద్యార్థులకు అన్ని వసతులు కల్పిస్తానని విశ్రాంత ఐజీ షేక్ మహమ్మద్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించి మాట్లాడుతూ ఈ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అన్నీ సౌకర్యాలు కల్పించాలన్న లక్ష్యంతో పాఠశాలను సందర్శించి, వెంటనే తాగునీటి బోరును వేయించారు. పాఠశాల మౌలిక సదుపాయాల అభివృద్ధికి కావలసిన ప్రణాళికను రూపొందించి తక్షణమే అమలు చేసే విధంగా స్థానిక తహసీల్దార్‌ను కోరడం జరుగుతుందన్నారు. పాఠశాల విద్యార్థుల్లో మొబైల్ ఫోన్ అనవసర వినియోగం గురించి, పదో తరగతి విద్యార్థులు చక్కని ప్రతిభ కనబరిచి వందశాతం ఉత్తీర్ణత తీసుకురావాలని విద్యార్థులకు సలహాలు సూచనలు అందించారు. మండలంలో గల ఔత్సాహకుల నుండి డొనేషన్స్ రూపంలో పాఠశాలకు కావలసిన సదుపాయాలు కల్పించడానికి కృషి చేయాలని స్థానిక కమిటీ చైర్మన్ వారిని కోరారు. హెచ్ఎం నాగలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సచివాలయాల ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర – ఎమ్మిగనూరు: పట్టణంలో ఇంటి స్థలాల కొరకు దరఖాస్తులను సచివాలయాలలో ఆన్ లైన్ చేయని సచివాలయల అధికారులపై చర్యలు తీసుకోవాలని ఏపీ మహిళా సమాఖ్య పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు వాణి, ఈరమ్మ కోరారు. బుధవారం సీపీఐ కార్యాలయంలో ఏపీ మహిళా సమాఖ్య ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో ప్రజలు ఇంటి స్థలాలకు సచివాలయాలలో ప్రజలు దరఖాస్తు చేసుకోవడానికి వెళితే అధికారులు ఆన్‌లైన్ చేసుకోకుండా ప్రజలను సచివాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సచివాలయాల అధికారులు అలసత్వాన్ని వీడి, తక్షణమే పేద ప్రజల ఇంటి స్థలాలకు ఆన్‌లైన్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏపీ మహిళా సమాఖ్య కార్యకర్తలు చామండి, నాగవేణి, సరోజ, వెంకటేశ్వరమ్మ, లక్ష్మీ, పద్మ, రేణుక, వీరమ్మ, తిమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

ఇష్టానుసారంగ రైతులు యూరియా వాడొద్దు

విశాలాంధ్ర – హెూళగుంద : ఆలూరు డివిజన్ లోని రైతులు ఇష్టానుసారంగా యూరియాను వాడుతున్నారని ఎడిఏ చంగల్ రాయుడు యాదవ్ అన్నారు. రైతు సేవ కేంద్రంలో బుధవారం ఆయన మాట్లాడుతూ రైతులు ఇష్టానుసారంగా యూరియాను వాడడం వల్ల పంట పొలాలు బీడుగా మారుతున్నాయని అన్నారు. రైతులు యూరియాను తక్కువ మోతాదులో పంట పొలాలకు వేయాలని అలాగే ఎక్కువ శాతం సేంద్రియ ఎరువు, వర్మీ కంపోస్టులు వాడడం వల్ల అధిక దిగుబడి సాధించవచ్చు అన్నారు. అరతడి దుక్కుల్లో కాంప్లెక్స్ ఎరువులు రైతులు ఉపయోగిస్తే మేలని, అధికంగా యూరియా వాడడం వల్ల భూములు సారవంతంగా ఉండవని అన్నారు. రైతులకు అవసరానికి తగ్గట్టు యూరియా అందించడానికి సిద్ధంగా ఉన్నామని, యూరియా దొరుకుతుందో, లేదో అని ముందస్తుగా నిల్వ ఉంచుకోవడానికి ప్రయత్నించడం వల్ల యూరియా కొరత ఏర్పడుతుందని వ్యవసాయ అధికారుల సలహా సూచనలను పాటించి రైతులు యూరియా, పొటాష్ ఎరువును ఉపయోగించుకో వాలని కోరారు. ఆర్ఎస్‌కేలో నిలువ ఉన్న యూరియాను పరిశీలించి రైతులకు పంపిణీ చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని వ్యవసాయ అధికారికి ఆదేశించారు.

కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యం

విశాలాంధ్ర–గోనెగండ్ల: మండల పరిధిలోని అలువాల గ్రామంలో బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి పర్యటించారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా అలువాల గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఎమ్మెల్యే వివరించారు. గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీరు, డ్రైనేజీ, విద్యుత్ లైట్లు, సీసీ రోడ్లు, స్మశాన వాటిక సమస్యలను, గ్రామ ప్రజలు, ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలన్నిటిని పరిష్కరించాలని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సంక్షేమం సాధ్యమవుతుందని, సీఎం చంద్రబాబు అధికారం చేపట్టిన తర్వాత సూపర్ సిక్స్ పథకాలపై ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. వాటిలో భాగంగానే పింఛన్, గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం, తదితర పథకాలు ప్రజలకు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ డాక్టర్ బాష, పలు శాఖల అధికారులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు ,పాల్గొన్నారు.

40 తులాల వెండి, రూ.20 వేలు నగదు చోరీ

విశాలాంధ్ర – చిప్పగిరి: మండల కేంద్రంలోని గోవిందప్ప స్వామి దేవాలయం నందు 40 తులాల వెండి నగదు చోరీ అయిన సంఘటన చోటు చేసుకుంది. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఎస్ఐ ఏపీ శ్రీనివాసులు పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ గత రాత్రి చిప్పగిరి గోవిందప్ప స్వామి దేవాలయం నందు గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడ్డారు. దేవాలయం తాళాలు పగలగొట్టి 40 తులాలుతో చేసిన రెండు నాగుపాము పడగలు, ఒక హారంతో పాటు హుండీలో ఉన్న రూ.20 వేలు నగదును దొంగలించారు. దీంతో గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

భారతి నిలయం స్కూల్
నర్సరీ నుండి 5వ తరగతి వరకు
ఆం.ప్ర. ప్రభుత్వంచే గుర్తింపు పొందినది
మీ పిల్లల భవిష్యత్తుకు తొలి అడుగే చాలా ప్రాముఖ్యమైంది. పిల్లలకు ఆట, పాటలతో కూడిన సరైన విద్యాబోధన నేర్పించబడును.
మా పాఠశాల ప్రత్యేకతలు:
1. మినరల్ వాటర్ (త్రాగడానికి)
2. మినీ లైబ్రరీ
3. ఆడియో & వీడియో ద్వారా బోధన
4. ప్రతి తరగతికి ప్రత్యేక గది
5. అనుభవం కలిగిన ఉపాధ్యాయులు
1. ఉచిత కంప్యూటర్ శిక్షణ
2. ఉచిత డ్రాయింగ్ శిక్షణ
3. ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు
మహర్షి ట్యూషన్స్
తెలుగు మరియు ఇంగ్లీష్ మీడియాల్లో అన్ని సబ్జెక్టులకు ఉత్తమమైన కోచింగ్ ఇవ్వబడును.
1వ తరగతి నుండి 10వ తరగతి వరకు కూడా ట్యూషన్స్ చెప్పబడును

అల్మూరి మఠం మహర్షి గిరిజావాణి
కరస్పాండెంట్
సంతపేట, ఆదోని, కర్నూలు జిల్లా - 7983463355

SAI BHARATHI
EM HIGH SCHOOL
Nursery to X Class | Recognised by Govt. of A.P
Education is a Commitment to Excellence in Teaching and Learning
* Improve Learning Quality
* Diverse Learning Techniques
* Generating Student interest and Motivation
* Learning wiil be More easier to understand

B.C. Durgesh, Director
M.Sc., M. Phil., M.Ed.,
Dip., Journalism,
UPSF State General Secretary.
BETTER FUTURE STARTS HERE
Contact No. +91 9959757417 | +91 8801544106

నిజాలను నిర్భయంగా రాస్తూ, సంచలనాత్మకమైన కథనాలతో దిన, దినాభివృద్ధి చెందుతున్న విశాలాంధ్ర దినపత్రిక 73వ వార్షికోత్సవం సందర్భంగా పాఠకులకు, యాజమాన్యానికి, సిబ్బందికి, ప్రజలకు, అధికారులకు
శుభాకాంక్షలు
జై భీమ్ సాయిరాం
పట్టణ వై.సి.పి. సీనియర్ యువ నాయకులు

తెలుగుగంగ ఆయకట్టుకు నీటి విడుదల : పీసీ చైర్మన్

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల పరిధిలోని తెలుగుగంగ ప్రధాన కాలువ నుండి ఆయా గ్రామాలకు సంబంధించిన 14వ బ్లాక్ లాక్ ఓపెన్ చేసి దిగువకు నీటిని విడుదల చేశారు పిసి చైర్మన్ సంజీవ్ కుమార్ రెడ్డి ,తెలుగు గంగ ఈఈ దశరథ రామ్ రెడ్డి, గాజులపల్లి ఆర్ ఎస్ దెగ్గర ఉన్న 14వ బ్లాక్ వద్ద గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి నీటి విడుదల కార్యక్రమానికి బుధవారం శ్రీకారం చుట్టారు. కూటమి ప్రభుత్వంలో నెల రోజులు ముందే రైతులకు నీళ్లు అందిస్తున్న ఘనత చంద్రబాబు నాయుడుదే అని అన్నారు . రైతులు బాగుండాలనేదే సీఎం చంద్రబాబు నాయుడు ధ్యేయం తెలుగుగంగ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ చెన్నా రెడ్డి గారి జీవకుమార్ పేర్కొన్నారు. బానకచర్లకు నీరు వచ్చేలా కృషి చేస్తున్న సీఎం చంద్రబాబు నాయుడుకు రైతుల తరపున ధన్యవాదాలు తెలియజేశారు. ఈఈ దశరథ రమిరెడ్డి మాట్లాడుతూ శ్రీశైలం, ఆళ్లగడ్డ ,నంద్యాల నియోజకవర్గంలోని 43,946 36 ఎకరాల ఆయకట్టుకు తెలుగంగ ద్వారా నిరందించడం జరుగుతుందని అన్నారు. తెలుగు గంగ 10 నుంచి 20 వ సులూయిస్ వరకు నీటి విడుదల జరిగిందని, ప్రతి రైతుకు చివరి ఆయకట్టు వరకు నీరు అందించే ప్రయత్నం చేస్తామన్నారు. డీసీ క్రాంతికుమార్, డబ్లు ఏఏ ప్రెసిడెంట్‌లు అశోక్ కుమార్ రెడ్డి,మహేశ్వర రెడ్డి, డిఈలు ఓబుల్ రెడ్డి,వేంకట రెడ్డి, సామెల్, ఏయిలు రమేష్,కుమారి,టిసి మెంబెర్లు,రైతులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాలపై ఆకస్మిక దాడులు : రాష్ట్ర బృందం

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల పరిధిలోని పలు పురుగుమందులు, ఎరువుల దుకాణాలను, విత్తన దుకాణాలను వ్యవసాయ శాఖ సంచాలకులు నరసింహారెడ్డి, రాష్ట్ర స్థాయి తనిఖీ బృందం ఆకస్మిక దాడులు నిర్వహించారు. అనంతపురం ఎస్పై జి.గోపాలుడు, ఆళ్ళగడ్డ వ్యవసాయ సహాయ సంచాలకులు సి.విజయ్ శేఖర్ మరియు శిరివెళ్ల మండల వ్యవసాయ అధికారి ఈ సుధాకర్ కలిసి ఉమ్మడిగా దాడులు నిర్వహించారు. పలు విత్తన, ఎరువుల, పురుగుమందుల దుకాణాలలో గోడౌన్లలో తనిఖీ చేసి నిల్వలను స్టాక్ రిజిస్టర్ లను, వివిధ రకాల అనుమతి పత్రాలను పరిశీలించారు. ఈ తనిఖీలో భాగంగా శ్రీ లక్ష్మి నరసింహ ఎరువుల షాప్ నందు 3,52,900 రూపాయల విలువ గల ఎరువులు మరియు శ్రీకాంత్ ట్రేడర్స్ నందు తనిఖీ చేసి 6,61,000 రూపాయల విలువ గల ఎరువులను రికార్డులో సరిగా లేనందువలన అమ్మకాన్ని నిలిపివేయడం జరిగినది . ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి తనిఖీ బృందం నరసింహారెడ్డి మరియు జి. గోపాలుడు మాట్లాడుతూ విత్తన చట్టం ఎఫ్ సి ఓ 1985 చట్టం ప్రకారం వ్యాపారం నిర్వహించు కోవాలని దుకాణాల యందు మరియు గోడౌన్ల యందలి స్టాక్ నిలువలను ప్రతిరోజు మండల వ్యవసాయ అధికారులకు తెలియచేయాలని అలాగే స్టాక్ రిజిస్టర్లు మరియు స్టాక్ బోర్డులను ప్రతిరోజు అప్డేట్ చేయాలని, ఎరువులను విత్తనాలను మరియు పురుగుమందులను ఎంఆర్‌పి ధరల కంటే అధికంగా విక్రయించరాదని, ప్రతి రైతుకు రసీదు తప్పనిసరిగా ఇవ్వాలని తెలియజేయడం జరిగింది. ప్రభుత్వం నుంచి అనుమతి పొందిన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులను మాత్రమే విక్రయించాలని హెచ్చరించడం జరిగింది. నంద్యాల జిల్లాకు కేటాయించిన ఎరువులను నంద్యాల జిల్లాలోనే విక్రయించాలని హెచ్చరించడం జరిగింది. చట్టాన్ని ఉల్లంఘించి ఎవరైనా వ్యాపారం నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.. తనిఖీలు ఒకపక్క జరుగుతా ఉంటే మరోపక్క దుకాణ యజమానులు దుకాణాలను మూసి దానాలు వేసి ముఖం దాటేయడం తనిఖీ బృందం పలు అనుమానాలు వ్యక్తం చేస్తూ ఎరువుల దుకాణాలు మూసి నా యజమానులకు సోకాసు నోటీసులు జారీ చేయాలని స్థానిక వ్యవసాయ అధికారి ఇ సుధాకర్ ను రాష్ట్రస్థాయి తనిఖీ బృందం ఆదేశించారు.

నారా లోకేష్‌ని కలసిన ఏవి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను విజయవాడలోని తాడేపల్లి నివాసం నందు రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్, టిడిపి సీనియర్ నాయకుడు ఏవి సుబ్బారెడ్డి మర్యాదపూర్వకంగా బుధవారం కలిశారు. పుష్పగుచ్ఛం స్థానంలో పెన్నులు పుస్తకాలు అందచేసి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల సమయంలో నారా లోకేష్ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన యువగళం పాదయాత్ర పుస్తకాన్ని ఏవి సుబ్బారెడ్డికి అందజేశారు.

రైతుల పంటలు పరిశీలన

విశాలాంధ్ర - బనగానపల్లె : క్రైప యూనిట్ పండ్లాపురం గ్రామంలో లత,నారాయణరెడ్డి, సురేష్ రామ రాజు, ఆదర్శ రైతులు పకృతి వ్యవసాయంతో పండించే పంటలను డిపిఎం శ్రీనివాసులు పరిశీలించారు. డిపిఎం శ్రీనివాసులు వారికి పకృతి వ్యవసాయంపై పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిపిఎం సలాం, స్టాఫ్ రవీంద్ర చారి,విజయభాస్కర్ మౌనిక, యూనిట్ ఇన్చార్జిలతా, డిజిటల్ సోమశేఖర్, ఐసిఆర్పిలు కులాయిస్వామి, శివ, రామ మద్దిలేటి, పాల్గొన్నారు.

ప్రభుత్వాసుపత్రిలోనే ప్రసవాలు జరిగేలా కృషి చేయండి

విశాలాంధ్ర - చాగలమర్రి : ప్రసవాలు ప్రభుత్వాసుపత్రిలోనే జరిగేలా వైద్య సిబ్బంది కృషి చేయాలని జిల్లా ప్రోగ్రాం అధికారి అంకిరెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని మద్దూరు, చాగలమర్రి 2,3 విలేజ్ హెల్త్ క్లినిక్లను ఆకస్మికంగా ఆయన తనిఖీ చేసారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గర్భవతుల, బాలింతలనమోదుపై సిబ్బందికి తగు సూచనలు సలహాలను ఇచ్చారు. గర్భవతులను 12 వారాల లోపు నమోదు చేసి మాతా శిశు సంరక్షణ కార్యక్రమంలో భాగంగా తప్పక పరిశీలించి అన్ని రకాల వైద్య సేవలు అందించాలని కోరారు. అనంతరం చాగలమర్రిలోని ఐదవ సచివాలయ పరిధిలోని సంచార చికిత్స వైద్య శిబిరాన్ని, స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. కార్యక్రమంలో వైద్యులు ఇమ్రాన్, అంజలి, ఎంపిహెచ్ఈఓ శివరామయ్య సూపర్‌వైజర్ రామలింగారెడ్డి, ఎంఎల్‌హెచ్‌పిలు హుస్సేన్, విష్ణుప్రియ, సురేంద్రబాబు,ఆరోగ ఆరోగ్య,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

బాలికల వసతి గృహం తనిఖీ

వసతిగృహానికి అవసరమయ్యే ఫర్నిచర్ అందజేస్తా

జిల్లా బీజేపీ అధ్యక్షులు అభిరుచి మధు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల్లో నాణ్యమైన

ఆహారం అందిస్తే విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు అన్నారు. పట్టణ శివారు వైఎస్సార్ నగర్లోని కస్తూరిబా బాలికల వసతి గృహాన్ని ఎంఇఓ శివరాంప్రసాద్‌తో నంద్యాల బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు తనికి చేశారు. దేశవ్యాప్తంగా బిజెపి అధిష్టానం ఆదేశాల మేరకు ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల్లో బిజెపి నేతలు తనికీలు నిర్వహిస్తున్నారు. వసతి గృహంలో కలియతిరిగి విద్యార్థినులతో మాట్లాడి సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.విద్యార్థినిలు భోజనం చేస్తుండడంతో వారివద్ద కింద కూర్చొని మూడు పూటల మీకు పెట్టే టిఫిన్, భోజనం బాగున్నాయా లేవా అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినిలు ఆయనతో మాట్లాడుతూ మంచి రుచికరమైన భోజనం, టిఫిన్ వేడి, వేడిగా పెడుతున్నారని, ఇంటి భోజనం మాదిరిగా ఉందని చెప్పడం విశేషం. బిజెపి జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు మాట్లాడుతూ హాస్టల్‌కు కావలసిన ఫర్నిచర్ ను అందజేస్తామని హామీ ఇచ్చారు.

విత్తన, ఎరువుల దుకాణాలు తనిఖీ

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : పట్టణంలోని పలు విత్తన, ఎరువుల దుకాణాలను



వ్యవసాయ విజిలెన్స్ అధికారులు బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. పట్టణంలోని ధనలక్ష్మి వెంకటేశ్వర మహాలక్ష్మి అగ్రిటెక్ తదితర దుకాణాలను తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు. రూ.2లక్షల 95 వేలు సంబంధించి సీడ్స్‌కు సరైన రికార్డులు లేకపోవడంతో వాటిని అమ్మ వద్దని ఆదేశాలు జారీ చేశారు. ఈ తనిఖీల్లో బద్వేలు ఏడిఏ నరసింహారెడ్డి, విజిలెన్స్ ఎస్ఐ గోపాలుడు, ఆళ్లగడ్డ ఏడిఏ విజయ శేఖర్, ఆళ్లగడ్డ వ్యవసాయ అధికారి ఏవో కిషోర్ కుమార్ రెడ్డిలు ఈ తనిఖీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రతి రైతుకు రసీదు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. అలాగే విత్తనాలను, పురుగుమందులను ఎమ్మార్పీ ధరల కంటే అధికంగా విక్రయించరాదన్నారు. ప్రభుత్వం నుంచి అనుమతి పొందిన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు మాత్రమే విక్రయించాలన్నారు. లేకపోతే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

విద్యార్థులు వృత్తివిద్యా కోర్సులలో రాణించాలి

విశాలాంధ్ర -వెల్దుర్తి: విద్యార్థులు వృత్తి విద్యా కోర్సులలో రాణించాలని పీఎంశ్రీ జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చంద్రావతి అన్నారు. ప్రపంచ యువజన నైపుణ్య దినోత్సవ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినులకు సమగ్రశిక్ష వొకేషనల్ విభాగం ఆధ్వర్యంలో రిటైల్, ఐటీ, బ్యూటీవెల్నెస్ కింద శిక్షణ అందించారు.వాటిపై విద్యార్థులకు క్విజ్, చిత్రలేఖనం, రోల పోటీలు ఏర్పాటు చేశారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు వృత్తి విద్యా కోర్సులు చేయడంతో స్వయం ఉపాధి ఏర్పరచుకోవచ్చున్నారు. వొకేషనల్ ట్రైనీలు పాల్గొన్నారు.

పాములు జీవవైవిధ్య సమతుల్యతను కాపాడతాయి

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : పాములను చంపరాదని ఇవి జీవవైవిధ్య సమతుల్యతను కాపాడతాయని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పద్మావతి బాయ్, పశువైద్యాధికారి అరుణ్ వెస్లీ అన్నారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆత్మకూరు జంతు శాస్త్రం విభాగం ఆధ్వర్యంలో విద్యార్థినీ, విద్యార్థులకు అంతర్జాతీయ పాముల దినోత్సవం పురస్కరించుకుని అవగాహన సదస్సు డిప్యూటీ డైరెక్టర్ టైగర్ ప్రాజెక్ట్ అటవీశాఖ అధికారి సాయిబాబా ఆదేశానుసారం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ కృష్ణ ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచంలో 3600 సర్ప జాతులు ఉన్నాయని, మన భారతదేశంలోనే 360 సర్ప జాతులు ఉన్నాయని వీటిలో నాలుగు జాతులు మాత్రమే విష సర్పాలని, మిగిలినవి విషరహిత సర్పాలని అన్నారు. మన ప్రాంతంలో విష సర్పలలో నాగుపాము, రక్త పింజరీ, చిన్న రక్త పింజరీ, కట్లపాము ప్రమాదకరమన్నారు. అనంతరం కళాశాల జంతు శాస్త్ర అధ్యాపకుడు కృష్ణ మాట్లాడుతూ పాములను చంపరాదని ఇవి జీవవైవిధ్య సమతుల్యతను కాపాడతాయని తెలియజేశారు. సహజంగా పాములు కాటు వేయని వాటికి ప్రాణహాని కలిగినప్పుడు మాత్రమే కాటు వేస్తాయన్నారు. ఈ సమావేశంలో టూరిజం మేనేజర్ ఇస్మాయిల్, కళాశాల అధ్యాపకులు విద్యాసాగర్, రమేష్ కుమార్, సుబ్బయ్య, అచ్యుత్ కుమార్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు సూచించారు. నగరంలోని తన కార్యాలయం ఆవరణంలో భాగ్యానంద్ బోటానికల్ సొసైటీ ఆధ్వర్యంలో ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీ నాగరాజు మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ , ముఖ్యమంత్రి చంద్రబాబు చూపుతున్న పర్యావరణ దృక్పథానికి అనుగుణంగా భాగ్యానంద్ సొసైటీ వారు జిల్లాలో 30 వేల మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు.మొక్కల పెంపకంతో కాలుష్యాన్ని నియత్రించవచని తెలిపారు. నాటిన ప్రతి మొక్కను కాపాడు కోవాల్సిన బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగ్యానంద్ బోటానికల్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్. ప్రవీణ్, రాష్ట్ర కురువ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ , టీడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భూ రీ సర్వేపై సమీక్ష

విశాలాంధ్ర - చిప్పగిరి: రైతులకు సంబంధించిన పొలాల రీసర్వే సమీక్ష సమావేశం నిర్వహించారు. బుధవారం మండల పరిధిలోని దౌల్తాపురం గ్రామం నందు పొలాల భూ సర్వేపై గ్రామ రెవెన్యూ కార్యదర్శి కొండా పెద్దన్న ఆధ్వర్యంలో రైతుల సమక్షంలో సమావేశంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఇన్చార్జి తాసిల్దార్ ఇజాజ్ అహ్మద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు మాసాలుగా దౌల్తాపురం గ్రామానికి సంబంధించిన రైతుల పొలాలను మూడు టీముల ద్వారా రీ సర్వే చేయడం జరిగిందన్నారు. భూ రీ సర్వేపై రైతులకు ఎలాంటి సందేహాలు కలగకుండా రైతుల సమక్షంలో బహిరంగ సమావేశమును ఏర్పాటు చేశామన్నారు. కనుక రైతులకు సంబంధించిన పొలాలపై సందేహాలు ఉంటే సంబంధిత రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకొని వచ్చి సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల సర్వేయర్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

సహకార సంఘం అధ్యక్షులుగా రంగప్ప ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర-పత్తికొండ: ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి

సంఘం అధ్యక్షులుగా చందోలి గ్రామానికి చెందిన తలారి రంగప్ప, డైరెక్టర్లుగా ఎరుకల చెరువు సురేంద్ర, పందికోన జగన్నాథం లు బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా రంగప్ప మాట్లాడుతూ వ్యవసాయ సహకార పరపతి బ్యాంక్ ద్వారా రైతు ప్రయోజనాల కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు తనను ఈ పదవికి ఎంపిక చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది, తెదేపా జిల్లా ఉపాధ్యక్షులు సాంబశివారెడ్డి, కేఈ హరిబాబు, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముత్యాల తిరుపాల్, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి రామానాయుడు, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి బత్తిన లోకనాథ్, ఎంపీటీసీ రాజు, ఆదినారాయణ, శ్రీనివాసులు గౌడ్, వివిధ గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు చైర్మన్ రంగప్పను శాలువా పూలమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

పకడ్బందీగా ఓటు నమోదు ప్రక్రియ చేపట్టాలి

విశాలాంధ్ర - క్రిష్ణగిరి : పకడ్బందీగా ఓటు నమోదు ప్రక్రియ



చేపట్టాలని పత్తికొండ ఆర్డిఓ భరత్ నాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన మండల పరిషత్ కార్యాలయంలో బిఎల్వోలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు బిఎల్ఓలకు ఒక రోజు ట్రైనింగ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 18సంవత్సరాలు నిండిన వారు ఓటు హక్కుకు అర్హులన్నారు. నూతన ఓటర్ నమోదు ప్రక్రియతో పాటు ఓటర్ జాబితాలో తప్పులు ఉంటే సరిచేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ప్రకాష్ బాబు, ఎంపీడీవో మోహన్ కుమార్, పత్తికొండ ఎన్నికల తాసిల్దార్ లక్ష్మి, డిప్యూటీ తాసిల్దార్ రాజేష్, ఆర్ ఐ మనోహర్, వీఆర్వోలు బూతు లెవల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బంగారు కుటుంబాల దత్తత పూర్తి కావాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : జూలై 31వ తేదిలోపు బంగారు కుటుంబాల దత్తత పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో నియోజకవర్గ స్పెషల్ అధికారులు, ఎంపిడిఓలు, డిస్ట్రిక్ట్ విజన్ ప్లాన్ యూనిట్, నియోజకవర్గ విజన్ ప్లాన్ యూనిట్ సభ్యులతో జీరో పావర్టీ పి4 పాలసీ అమలుపై జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జీరో పావర్టీ పి4 పాలసీ అమలులో భాగంగా జిల్లాలో 64128 బంగారు కుటుంబాలను గుర్తించడం జరిగిందన్నారు. గ్రామాలు, వార్డుల్లో ఈ నెల 15నుండి 25 వ తేదీ వరకు గ్రామసభలను నిర్వహించడం జరుగుతోందని, గ్రామ సభల్లో ఈ బంగారు కుటుంబాల జాబితాను మరోసారి పరిశీలన చేసి, అర్హులైన వారితో తుది జాబితాను తయారు చేయాలన్నారు. సమావేశంలో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, పి4 పాలసీ స్టేట్ కన్సల్టెంట్ స్పర్శ్, సీపీవో హిమ ప్రభాకర్ రాజు, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, హౌసింగ్ పిడి చిరంజీవి, జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్, ఇండస్ట్రీస్ జిఎం జవహర్ బాబు, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్, డిపిఓ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు మెరుగైన సేవలు అందించాలి

విశాలాంధ్ర - కోడుమూరు : మండలంలోని ఆయా గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాల్లో పనిచేస్తున్న వ్యవసాయ శాఖ సిబ్బంది ప్రతిఒక్కరూ రైతులకు మెరుగైన సేవలు అందించాలని మండల వ్యవసాయాధికారి ఎస్ రవిప్రకాష్ గౌడ్ రైతు సేవ కేంద్రాల సిబ్బందికి సూచించారు. ఈ మేరకు బుధవారం మండల కేంద్రంలోని మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో ఆయన గ్రామాల్లోని రైతు సేవ కేంద్రాలలో కొత్తగా విధుల్లోకి చేరిన వ్యవసాయ శాఖ సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. బదిలీలలో భాగంగా కొత్తగా వచ్చిన వ్యవసాయ శాఖ సిబ్బందితో ఏవో రవిప్రకాష్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ మొదలైందని,బదిలీపై మండలానికి వచ్చిన వారందరూ గ్రామంలోని రైతులతో మమేకమై వారికి మెరుగైన సేవలు అందించాలని చెప్పారు. ఈ సమావేశంలో అన్ని గ్రామాల రైతు సేవ కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

నిరంతరం అందుబాటులో ఉండి సేవలందించాలి

విశాలాంధ్ర - సి.బెళగల్ : కొత్తగా వచ్చిన గ్రామ రైతు సేవ కేంద్రం ఇన్చార్జీలు నిరంతరం రైతులకు అందుబాటులో ఉండి సేవలందించాలని మండల వ్యవసాయ అధికారి జి.మల్లేష్ కుమార్ సూచించారు. మండల వ్యవసాయ అధికారి జి.మల్లేష్ కుమార్ బుధవారం వ్యవసాయ కార్యాలయం నందు బదిలీల కారణంగా కొత్తగా వచ్చినటు వంటి అన్ని గ్రామ రైతు సేవ కేంద్ర ఇన్చార్జీలతో సమావేశాన్ని నిర్వహించి ఆయన మాట్లాడుతూ రైతులకు నిరంతరం అందుబాటులో ఉండి వారికి సేవలందించాలని వ్యవసాయ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓల తోపాటు అన్ని గ్రామ రైతు సేవా కేంద్ర ఇన్చార్జీలు, ఎంపీఈవోలు తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల పట్ల రైతులు అధైర్యపడవద్దు

విశాలాంధ్ర - ఆదోని రూరల్: ఈ ఏడాది వ్యవసాయానికి అవసరమైనంత ఎరువులు అందుబాటులో ఉన్నాయని రైతులు అధైర్య పడవలసిన అవసరం లేదని మండల వ్యవసాయ అధికారి బివిజి. సుధాకర్ భరోసా ఇచ్చారు. జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు ఖరీఫ్ సీజన్లో రైతులకు విరమణ సకాలంలో అందుబాటులో ఉంచాలని బుధవారం కేడీసీఎంఎస్ వేర్ హౌస్ గోడములో నిలవలను తనిఖీ చేశారు. మండల వ్యవసాయ అధికారి బివిజి సుధాకర్ చొరవతో రైతు సేవా కేంద్రాల్లో దాదాపు 327 మంది రైతులకు యూరియా పర్మిట్లను జారీ చేయడం జరిగింది. కేడీసీఎంఎస్ వేర్ హౌస్ ద్వారా 1330 యూరియా బస్తాలు పంపిణీ చేశారు. మండలంలోని పెద్ద హరివాణం, ధనాపురం, చిన్న పెండెకల్ రైతు సేవా కేంద్రాల్లో యూరియా అందుబాటులో ఉన్నట్లు తెలిపారు.705 మెట్రిక్ టన్నులు ఏంసీఎఫ్ యూరియా రేకు పాయింట్ వచ్చినదని, 3001మెట్రిక్ టన్నుల క్రిప్కో యూరియా, 441 బిపిఎల్ యూరియా రేపు పాయింట్ కు వస్తుందని పేర్కొన్నారు. ఏఈఓ సతీష్, కేడీసీఎంఎస్ వేర్హౌస్ మేనేజర్ ప్రకాష్ రెడ్డి ఉన్నారు.

విజిలెన్స్ అధికారులు ఆకస్మిక దాడులు

విశాలాంధ్ర - హొళగుంద: హొలాగుందాలో బుధవారం వ్యవసాయ అధికారులు గుంటూరు ఏడిఏ సుందర్రాజు, విజిలెన్స్ మరియు పోలీస్ ఎన్ఫోర్స్మెంట్ అధికారి వెంకట ప్రసాద్ ఎరువులు, విత్తనాల ఫైటిలైజర్ అంగళ్లపై ఆకస్మిక దాడులు నిర్వహించారు. న్యూ ఈ ర్లింగేశ్వర ఫర్టిలైజర్ అంగట్లో ఆకస్మిక దాడులు నిర్వహించగ భౌతిక దాడుల్లో వ్యత్యాసం కనబడిందని అందువల్ల ఐదు లక్షల రూపాయలు నిల్వ ఉన్న ఎరువులు స్వాధీన పరుచుకుని లావాదేవీలను నిలిపివేశామని అన్నారు. శ్రీ ప్రసన్నాంజనేయ విత్తనాల అంగట్లో దాడులు చేయగ భౌతిక విలువల్లో తేడా కనిపించినందున 2,83,500 రూపాయల లావాదేవీలను నిలిపివేశామని అన్నారు. విజిలెన్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు దాడులు నిర్వహించడంతో అంగళ్ళ యజమానులకువణుకు పుట్టింది. ఆకస్మిక దాడుల్లో ఏడిఎ చంగల్ రాయుడు, వ్యవసాయ అధికారి ఆనంద లోక్ దళ్ పాల్గొన్నారు.

మధ్యవర్తిత్వం ద్వారా తగాదాలకు శాశ్వత పరిష్కారం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : మధ్యవర్తిత్వం ద్వారా తగాదాలకు శాశ్వత పరిష్కారం పొందవచ్చని సీనియర్ సివిల్ జడ్జి శైలజ, జూనియర్ సివిల్ జడ్జి భాస్కర్ పేర్కొన్నారు. దేశం కోసం మధ్యవర్తిత్వం కార్యక్రమంలో భాగంగా బుధవారం సీనియర్ సివిల్ జడ్జి, జూనియర్ సివిల్ జడ్జి ల ఆధ్వర్యంలో కోర్టు ఆవరణ నుంచి నాలుగు రోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి శైలజ మాట్లాడుతూ మధ్యవర్తిత్వంతో సమయం వృధా కాదని, వివిధ కేసుల్లో మధ్యవర్తిత్వం చేయడం ద్వారా సమస్య త్వరితగతిన పరిష్కారమై ప్రయోజనం చేకూరుతుందన్నారు. సామరస్య పూర్వకంగా కేసులను పరిష్కరించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు శివరామిరెడ్డి, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శివ ప్రసాద రావు, ఏజీపీ బాల గురురెడ్డి, న్యాయవాదులు సూర్యనారాయణ రెడ్డి, నీలకంఠేశ్వరం, డిసి విజయ్, వెంకటేశ్వర్లు, రమాదేవి, షాహినా బేగం, ఎల్ ఓబులేసు, సుబ్బయ్య, హెచ్చివి శేఖర్, బాబా ఫక్రుద్దీన్, మాదం రవితో పాటు కోర్టు సిబ్బంది,పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు జర్నలిస్టు హెల్త్ స్కీమ్ పొడిగింపు

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : వర్కింగ్ జర్నలిస్టు హెల్త్ స్కీమ్ 2025 -2026 ఆర్థిక సంవత్సరానికి పొడిగిస్తూ వైద్య ఆరోగ్య ,కుటుంబ సంక్షేమ శాఖ మంగళవారం జీవో యం.యస్ నెం. 77ను జారీ చేసింది. జిల్లా వ్యాప్తంగా అక్రిడిటేషన్లు అమలులో ఉన్న వర్కింగ్ జర్నలిస్టులందరూ ఈ పథకాన్ని ఉపయోగించుకోవలసిందిగా కర్నూలు జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కె.జయమ్మ ఒక ప్రకటనలో బుధవారం తెలిపారు. ఇందుకు సంబంధించి ప్రీమియం క్రింద రూ.1250 వెబ్ సైట్ ద్వారా చెల్లించి లబ్ది పొందవలసినదిగా తెలిపారు. ప్రీమియం చెల్లించిన జర్నలిస్టులు ఒరిజినల్ చలానా,దరఖాస్తు, రెన్యూవల్ చేయించుకున్న అక్రిడిటేషన్ జిరాక్స్ కాపీలను కలెక్టరేట్ లో ఉన్న సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో అందజేయాల్సిందిగా తెలిపారు. వర్కింగ్ జర్నలిస్టు హెల్త్ స్కీం ప్రీమియం రూ.2,500 కాగా ఇందులో జర్నలిస్టు వాటా రూ.1,250 ప్రభుత్వం వాటా రూ.1,250 అన్నారు. జర్నలిస్టు, భార్య/భర్త, పిల్లలు, జర్నలిస్టుపై ఆధారపడిన తల్లిదండ్రులకు ఈ స్కీమ్ వర్తిస్తుందన్నారు. ఈ స్కీమ్‌లో భాగంగా ప్రభుత్వం కార్పస్ ఫండ్‌ను నిర్వహిస్తూ జర్నలిస్టుల వైద్య ఖర్చులను డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు విధి విధానాలను అనుసరించి చెల్లిస్తుందన్నారు. జర్నలిస్టు హెల్త్ స్కీమ్ ద్వారా జర్నలిస్టులు, వారిపై ఆధారపడ్డ కుటుంబ సభ్యులకు ఏదైనా అనారోగ్యం సంభవించిన ప్రతిసారి రూ.2 లక్షల వరకు విలువ చేసే వైద్య సేవలు అందుతాయని, ఇలా సంవత్సర కాలంలో ఎన్నిసార్లైనా పరిమితులు లేకుండా ఈ సదుపాయాన్ని అందిస్తారని తెలిపారు. అక్రిడిటేషన్ కలిగి ఉన్న జర్నలిస్టులందరూ ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని కోరారు.

సాగునీటిని విడుదల : బొగ్గుల దస్తగిరి

విశాలాంధ్ర - సి.బెళగల్ : సి.బెళగల్ మండల పరిధిలోని గుండ్రేవుల గ్రామం దగ్గర తుంగభద్రా నది తీరంలో ఉన్న పులకుర్తి ఎత్తిపోతల పథకాన్ని బుధవారం కోడుమూరు నియోజకవర్గ శాసనసభ్యులు బొగ్గుల దస్తగిరి పూజలు నిర్వహించి పులకుర్తి ఎత్తిపోతల పథకం స్కీం అధికారులు, నాయకులతో కలిసి మోటార్లను స్విచ్ ఆన్ చేసి నీటిని వదిలి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతుల శ్రేయస్సు కోరుకొనే ముఖ్యమంత్రి అని, ఈ పులకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా చాలా గ్రామాల రైతులకు దాదాపు 9830 ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. ఈ నీటిని రైతులు సమన్వయంతో కలిసి మెలిసి వాడుకోవాలన్నారు. డీఈ చిదంబ రెడ్డి, డీసీ సభ్యులు గుడిపాడు మహేశ్వర్ రెడ్డి, ధర్మారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ చిన్న తిమ్మప్ప, మండల కన్వీనర్ చంద్రశేఖర్, అమర్, కొత్తకోట హరి, డిష్ వెంకటేష్, ధనుంజయ, తదితర ఆయా గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటర్ విద్య చాలా కీలకమైనది

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్ : కర్నూలు, బి.క్యాంప్ ప్రభుత్వ వొకేషనల్ జూనియర్ కళాశాలలో బుధవారం నాడు ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు సర్వేపల్లి రాధా కృష్ణన్ విద్యా దీవెన పథకం ద్వారా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఉచితంగా సప్లయి చేసిన పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, వొకేషనల్ ప్రాక్టికల్స్ రికార్డులను బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ సెక్రటరీ కృతికా శుక్ల ఆదేశాల ప్రకారం పంపిణీ చేయడం జరిగిందని ప్రిన్సిపాల్ డాక్టర్ యస్.నాగస్వామి నాయక్ తెలియజేశారు. ప్రిన్సిపాల్ ప్రసంగిస్తూ ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసిన పుస్తకాలను విద్యార్థులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని, విద్యార్థుల జీవితంలో ఇంటర్ విద్య చాలా కీలకమైనదని పట్టుదల, చక్కని ప్రణాళికతో చదవితే ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చు అని పేర్కొన్నారు. కార్యక్రమం లో కళాశాల లెక్చరర్స్ ప్రసన్న కుమార్, వాణి ప్రసన్న, రామకృష్ణ, మల్లికార్జున, కృష్ణ మోహన్, విజయశేఖర్, జబీన్ అక్తర్, సుజాత, సోమేష్, లక్ష్మి, ఉల్గోజి రావు, శ్రావణి, జెసింత, శ్రీధర్, బాల శంకర్, నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

నాయకత్వ శిక్షణా కార్యక్రమం

విశాలాంధ్ర - కర్నూల్ ఎడ్యుకేషన్ : కర్నూలు జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.శామ్యూల్ పాల్ నాయకత్వ శిక్షణా కార్యక్రమం జరుగుతున్న శ్రీ లక్ష్మీ శ్రీనివాస బి.ఎడ్ కళాశాలను సందర్శించారు. పాల్గొన్న ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులతో (హెచ్ఎంఎస్) ఆయన సంభాషించారు. ఆయన ప్రసంగంలో ఉపాధ్యాయ తరగతుల పర్యవేక్షణ, విద్యా కార్యకలాపాలు, ఎస్ఎంసిసభ్యులతో సంబంధాలు, అభ్యాస ఫలితాలు, మౌలిక సదుపాయాలు, నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులను ప్రోత్సహించడం, ఉత్తమ పద్ధతులను కనుగొనడం ,నెమ్మదిగా నేర్చుకునేవారికి మద్దతు ఇవ్వడం వంటి అంశాలు ఉన్నాయి ఈ శిక్షణా కార్యక్రమంలో సర్వ శిక్ష అభియాన్ సెక్టోరియల్ ఆఫీసర్లు, మాస్టర్ ఫెసిలిటేటర్లు, ప్రాథమిక పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.